తేదీ **05/12/2017**

**<u>బిట్ కాయిన్లతో సహా, కాల్పనిక కరెన్సీలవల్ల</u>** <u>(virtual currencies, VCs)</u> **<u>ప్రమాదంగురించి,</u>**

**<u>రిజర్వ్ బ్యాంక్ హెచ్చరిక</u>**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిసెంబర్ 24, 2013 తేదీన జారీచేసిన పత్రికా ప్రకటన దయచేసి చూడవలెనని ప్రజలకు విజ్ఞప్తి. ఈ ప్రకటనద్వారా, బిట్ కాయిన్ల వంటి కాల్పనిక కరెన్సీల వినియోగదారులకు, కలిగిఉన్నవారికి, వ్యాపారులకు వీటివల్ల ఆర్థికంగా, వ్యవహారపరంగా, చట్ట పరంగా, వినియోగదారుల భద్రతాపరంగా కలగబోయే ప్రమాదాల గురించి రిజర్వ్ బ్యాంక్ హెచ్చరించినది.

ఫిబ్రవరి 1, 2017 తేదీన జారీచేసిన పత్రికాప్రకటన ద్వారా, రిజర్వ్ బ్యాంక్ ఏ సంస్థకూ / కంపెనీకి ఇటువంటి పథకాలు నిర్వహించుటకు లేక బిట్ కాయిన్లు, VCలలో వ్యాపారముచేయుటకు లైసెన్స్ / అనుమతి జారీచేయలేదని స్పష్టంచేసింది.

VCల వెలకట్టడం, ప్రాథమిక కాయిన్ ఆఫరింగ్స్ (Initial Coin Offerings) ఇటీవల ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఇంతకుముందే చేసిన హెచ్చరికలను, పునరుద్ఘాటిస్తున్నది.

జోస్ జె కత్తూర్
చీఫ్ జనరల్ మానేజర్

పత్రికా ప్రకటన: **2017-2018/1530**